క్లుప్తంగా

లోకరక్షకుడు ఏసు క్రీస్తు



ప్రతిష్ఠారాధనలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

బల్లికురవ: సర్వమానావళికి లోకరక్షకుడైన క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం వెలమవారిపాలెం పంచాయతీలోని చినమ్ములమడక కాలనీలో ప్రార్థన మందిర ప్రతిష్ఠారాధన కార్యక్రమంలో మాట్లాడారు. రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, సర్పంచ్ నూనె ప్రభుదాసు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి పి. నరేష్ స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందించడం అభినందనీయం



ఆర్థిక సాయం అందిస్తున్న శంకర్

బల్లికురవ: అనారోగ్యంతో చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థికసాయం అందించడం అభినందనీయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మల్లాయపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సారెడ్డు పుల్లమ్మ అల్లుడు మేకల శివరామకృష్ణ అనారోగ్యంతో ఇటీవల చనిపోయాడు. బుధవారం రాత్రి ఆ కుటుంబాన్ని చైతన్య పరామర్శించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్దపాటి శంకర్ శివరామకృష్ణ భార్య వెంకాయమ్మకు లక్ష రూపాయలు, గ్రామానికి చెందిన ఏటూరి గురుమూర్తి ఇంటి నిర్మాణానికి రూ. 40 వేలను శంకర్ అందజేశారు. బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, గ్రామ సర్పంచ్ జూపల్లి రాఘవరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించండి



కారంచేడులో ఫీవర్ సర్వే రిజిస్టర్లు పరిశీలిస్తున్న డీపీఎంఓ ప్రదీప్‌కుమార్

కారంచేడు: వాతావరణంలో వచ్చిన మార్పులతో గ్రామాల్లో విష జ్వరాలు, వైరల్ ఫీవర్స్, అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల డీపీఎంఓ ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం కారంచేడు-3 గ్రామ సచివాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఇమ్యూనైజేషన్ కార్యక్రమంతో పాటు, వైద్య సిబ్బంది చేస్తున్న ఫీవర్ సర్వే పరిశీలించి అవసరమైన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఇంటికి వెళ్ళే వైద్య సిబ్బంది ఇంట్లో ఎంత మంది ఉంటారు, వారి ఆరోగ్య వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. శరీరంపై ఉండే రాగివర్ణం మచ్చల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. స్పర్శలేని మచ్చలుంటే వెంటనే మీ సమీప వైద్యశాలలో పరీక్షలు చేయించుకొని ఉచిత మందులు వాడుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, వసంతవల్లి, జగదీశ్వరి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చినగంజాంలో ఆపరేషన్ కవచ్



తీరప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు

చినగంజాం: రాష్ట్రంలో తీరప్రాంత భద్రతను పరిరక్షించడానికి నిర్వహించే ఆపరేషన్ కవచ్ కార్యక్రమాన్ని చినగంజాం మండలంలోని తీర ప్రాంతంలో ఎస్ఐ కె. సురేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఉగ్రవాద దాడి జరిగినప్పుడు పోలీసుల సంసిద్ధతను అంచనా వేయడానికి కోస్టల్ గార్డ్స్, మెరైన్ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి నిర్వహించే కార్యక్రమం ఆపరేషన్ కవచ్ అంటారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు ఆపరేషన్ సాగర్ కవచ్ నిర్వహించనున్నట్లు ఇందులో బుధ, గురు వారాల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ తన సిబ్బందితో మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు.

భూములు వేలం వేయండి

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని రావినూతల గ్రామంలో గల దేవాదాయ శాఖకు చెందిన వెంకన్న కుంట వ్యవసాయ భూములను ఈ ఏడాది కౌలు చేసుకునేందుకు గాను వేలం వేయించాలని రైతులు బుధవారం కోరారు. బుధవారం వేలం నిర్వహించడం జరుగుతుందని ప్రచారం చేసిన అధికారులు సాయంత్రం నాలుగు గంటల వరకు రాలేదని.. కొన్ని సంవత్సరాల నుంచి సక్రమంగా వేలం నిర్వహించకుండా రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

వలంటీర్లకు వందనం

సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి **దర**ఖాస్తు చేయించడం, ఆపద సమయాల్లో అండగా నిలవడం, ఒకటో తేదీ తెల్లవారు జామునే అవ్వాతాతల తలుపుతట్టి పింఛను డబ్బు చేతికందించి వారి ఆశీస్సులు పొందడం.. ఇదీ వలంటీర్ల పని. వాస్తవానికి వలంటీర్లు చేస్తున్నది పనికాదు సమాజసేవ. **కేవలం** రూ.5 వేల గౌరవ వేతనం తీసుకుంటున్న **వలంటీర్లు** కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజలకు అండగా నిలిచి మన్ననలు పొందారు.

కోవిడ్‌లో వలస కార్మికులకు అండగా..



కారంచేడు: కోవిడ్ ప్రభావం విపరీతంగా ప్రభలుతున్న మే నెలలో వారికి అండగా నిలచాడో గ్రామ వలంటీర్. కారంచేడు మండలంలోని ఆదిపూడి, తిమిడెదపాడు, యర్రంవారిపాలెం గ్రామాల సరిహద్దుల్లో కర్నూలు జిల్లా నుంచి కొంత మంది వలస కార్మికులు మిరప కోతలకు వచ్చారు. గ్రామంలో కాకుండ మిరప చేలవద్దనే వారు టెంట్‌లు వేసుకొని పిల్లలతో జీవనం సాగించే సమయంలో కోవిడ్ ప్రభావం గ్రామంలోను విపరీతంగా పెరిగింది. గ్రామానికి చెందిన ధనరాజుపల్లి నాగరాజు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారి వద్దకు వెళ్ళి వారిలో చైతన్యం కలిగించేలా అవగాహన కల్పించడంతో పాటు, వారికి అవసరమైన మాస్కులు, కూరగాయలు, బియ్యం వంటివి పంపిణీ చేశాడు.

వలంటీరు నాగరాజు (ఫైల్) ఆదిపూడి

– ఏ అధికారి చుట్టూ తిరగలేదు,



నాపేరు మల్లవరపు రేణుకమ్మ మేము గతంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మండల కార్యాలయాల చుట్టూ రోజూ తిరగాల్సి వచ్చేది. అప్పుడైతే రేపురా... ఎల్లుండు రా... అంటూ కాలం వెళ్లదీసే వారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి వలంటీర్ వ్యవస్థతో ప్రతి పని ఎంతో సులువైంది. అధికారులు చుట్టూ తిరిగే పని లేకుండా పోయింది. జగనన్న సురక్ష పథకంలో భాగంగా బుధవారం ఆధాయ సర్టిఫికెట్ పత్రాలను, పైసా ఖర్చు లేకుండా దరఖాస్తు చేసిన రోజే ఇచ్చారు.

మల్లవరపు రేణుకమమ్మ, పుల్లరిపాలెం

జగనన్న సురక్షతో ఆనందం



కొణిదెనలో పత్రం అందజేస్తున్న చైతన్య



వేటపాలెం: మహిళకు సర్టిఫికెట్ అందిస్తున్న కరణం వెంకటేష్

వేటపాలెం: జగనన్న సురక్షతో లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం కొత్తపేట సచివాలయం-3, పుల్లరిపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కరణం వెంకటేష్‌కు అధికారులు, సచివాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. ప్రజలకు సత్వర మేలు జరగాలని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అధికారులను ప్రజల చేరువ చేశారన్నారు. కుల, ఆదాయ, కౌలు, సర్టిఫికెట్‌లను అందజేశారు. ఎంపీడీఓ శర్మ, తహసీల్దార్ అశోక్‌వర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వరి, మాజీ సర్పంచ్ చుండూరి వాసు, మారుబోయిన పాపారావు, తుసిరామ్, షేక్ భాష, రమేష్, నెహ్రూ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జె.పంగులూరు: ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని హౌసింగ్ పీడీ ప్రసాద్ అన్నారు. కోటపాడులో ఎంపీడీఓ రామాంజనేయుల, రామకూరులో తహసీల్దార్ ఐ. పద్మావతి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. హౌసింగ్ పీడీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి కార్యక్రమం అన్ని వర్గాల వారికి ఎంతో మేలు కరంగా ఉంటుందని తెలిపారు. 11 రకాల ధ్రువపత్రాలు అందజేశారు. కోటపాడు సర్పంచ్ గొల్లపూడి నారాయణ, ఎంపీటీసీ తాటిపర్తి సామ్రాజ్యం, రామాకూరు ఎంపీటీసీ రామాంజమ్మ, సర్పంచ్ సుజాత, గ్రామ నాయకులు అడ్డగడ ఆంజనేయులు, యర్రం రామిరెడ్డి, సుబ్బారెడ్డి, పవన్, వెంకాయమ్మ, వీరాంజనేయులు, సత్యనారాయణ, నాగలక్ష్మి, గిరిబాబు, హరిబాబు పాల్గొన్నారు.



కోటపాడులో పత్రం అందిస్తున్న అధికారులు

బల్లికురవ: అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు పొందలేని వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సురక్షతో మరో అవకాశం కల్పించారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం కొణిదెన సచివాలయ పరిధిలో 1380 మందికి పత్రాలను అందజేశారు. బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కె. రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, సర్పంచ్‌లు లేపాక్షి, పి. మహాలక్ష్మమ్మ, స్థానిక నేత కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, తహసీల్దార్ కె. రవిబాబు, ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ, ఈవోఆర్డీ సుమతి, క్లీటి రవికుమార్, ప్రత్యేకాధికారులు శ్రీనివాసరావు, కల్పన, సెక్రటరీలు జి. సీతామహాలక్ష్మి, సీహెచ్ వరప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: చినగానుగపాలెం సచివాలయం పరిధిలో స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని ఓపెన్ ఆడిటోరియంలో కృష్ణ చైతన్య మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్. ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పద్మేష్, అనంతలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, వార్డు కౌన్సిలర్‌లు, స్థానిక నేతలు సందిరెడ్డి రమేష్, కాకాని రాధకృష్ణమూర్తి పాల్గొన్నారు.



నాగరాజుపల్లిలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ ఇతర అధికారులు

మార్టూరు: జనాగరాజుపల్లి, జొన్నతాళిలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కె. కృష్ణకుమారి, తహసీల్దార్ సురేష్ బాబు, ఎంపీపీ భూక్యాశాంతిబాయి, నాగరాజుపల్లి సర్పంచ్ నరేంద్రబాబు, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ బాషా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం ఇవ్వాలి



అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజా ప్రతినిధులు

చినగంజాం: రాజ్యాంగ బద్ధంగా ప్రజల ఓటింగ్‌తో గెలుపొందిన ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, అవగాహన లేని రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి చట్టాలను పక్కదారి పట్టించవద్దని ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అధికారులకు హితవు పలికారు. బుధవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ చట్టం అతిక్రమించి ఉద్యోగులు ప్రవర్తించడం తగదన్నారు. ఒక ప్రాంతంలో ఉపాధి పనులు నిర్వహించేందుకు తీర్మానం చేసి మరో ప్రాంతంలో నిర్వహిస్తున్నారని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. శనివారం రోజున మిగిలిన ఆరు రోజుల మస్టర్‌ను వేయడం, పనికి హాజరు కాని వారిని కూడా వచ్చినట్లు చూపడం గత నెల రోజులుగా జరుగుతోందన్నారు. వారాంతంలో వచ్చిన కూలీ డబ్బులు అక్రమంగా చేతులు మారుతోందని సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు శాఖలపై సమీక్ష నిర్వహించారు. వైస్ ఎంపీపీలు కాటుకూరి బాబురావు, టి. ప్రసన్న లక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ షా, తహసీల్దార్ పి. పార్వతి, ఎంపీడీఓ కె. స్వరూపరాణి, ఏపీఎం అంజిబాబు, పీఆర్ఏఓ డి. దాసు, జేఈ రామకుమార్, విద్యుత్ ఏఈ గణ నారాయణ, ఎంఈఓ ఎన్. కోటేశ్వరరావు, వైద్యాధికారులు శ్రీ చరణ్, కీర్తి సరోజ్, సర్పంచ్‌లు శివకుమారి, వడ్లమూడి సాంబశివరావు, నక్కల కృష్ణ, ఎంపీటీసీలు ఎం. రాంబాబు, ఎం. కళ్యాణి నాగాంజనేయ రెడ్డి, యల్లావుల తిరుపతిరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పొదుపు మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మెప్మా ఆర్పీలకు సూచనలు అందిస్తున్న కరణం వెంకటేష్

చీరాల: మెప్మాలోని పొదుపు మహిళలు ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు రిసోర్స్‌పర్సన్లు ప్రత్యేకంగా కృషి చేయాలని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో పొదుపు సంఘాల ఆర్పీలతో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వెంకటేష్ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్పీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా మహిళా సంఘాలకు సున్నా వడ్డీ, ఆసరా, చేయూత, ఉన్నతి, బ్యాంకు లింకేజీ రుణాల వంటి పథకాలు అందించేలా చూడాలన్నారు. రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు చిన్నతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, చేతి వృత్తుల ద్వారా ఉత్పత్తులు తయారీ చేసి అమ్మకాలు చేసేలా సూచించారు. సీఎంఎస్ సుబ్రమణ్యేశ్వరరావు, ఆర్పీలున్నారు.

పిల్లలంతా బడిలోనే ఉండాలి



దగ్గుబాడులో రీజాయినింగ్ ఇస్తున్న ఎంఈఓ-2 వెంకటేశ్వర్లు



చినగంజాం: బడిబయట పిల్లలను బడిలో చేరుస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ



విద్యార్థులను పాఠశాలలో చేర్పిస్తున్న ఆర్డీఓ రవీందర్

పర్చూరు (చినగంజాం): పిల్లలందరూ పాఠశాలలోనే ఉండాలని బాపట్ల ఆర్డీఓ జి. రవీందర్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం డ్రాప్ ఔట్స్ విద్యార్థులను పాఠశాలలో చేర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. అడుసుమల్లిలో ముడావత్ పద్మ అనే విద్యార్థినికి పదో తరగతిలో పది పాయింట్లు వచ్చాయి. అయితే బాలికను, తల్లిదండ్రులు కళాశాలలో చేర్పించటానికి నిరాకరించడంతో పద్మ తల్లిదండ్రులతో మాట్లాడి ఆమెను కళాశాలలో చేర్పించారు. పర్చూరు ఇందిరా కాలనీకి చెందిన మల్లా దాస్, మల్లా రాజు అనే ఇద్దరు డ్రాప్ ఔట్స్ విద్యార్థులను కూడా చేర్పించారు. ఆయన మాట్లాడుతూ నాడు- నేడు పథకం ద్వారా అన్ని పాఠశాలలను ఆధునికీకరించినట్లు తెలిపారు. మండలంలో ఉన్న 150 మంది డ్రాప్ ఔట్స్‌ను వెంటనే పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓని ఆదేశించారు. తహసీల్దార్ కె. సంధ్యశ్రీ,, ఎంఈఓ వెంకట రామయ్య, ఉపాధ్యాయులు కేడీవీ ప్రసాద్, హనుమంతరావు, శివ శాస్త్రి, బొజ్జా సురేష్, జయభారత్ రెడ్డి పాల్గొన్నారు.

చినగంజాం: రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి లక్ష్యం అని ఎంపీడీఓ కె. స్వరూపరాణి అన్నారు. బుధవారం బడికిరాని విద్యార్థుల ఇళ్లకు వెళ్ళి బడిలో చేర్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురిని చినగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఎంఈఓ అజయ్ బాబు, సీఆర్పీలు సురేంద్ర, ఎం. ఆశిష్, సిబ్బంది పాల్గొన్నారు.

దగ్గుబాడు (కారంచేడు): బడికి వెళ్ళాల్సిన వయస్సులోని చిన్నారులు బడి బయట (స్కూల్ డ్రాపౌట్స్) ఉండకూడదని ఎంఈఓ-1 ఎంవీ సత్యన్నారాయణ, ఎంఈఓ-2 మొలబంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం దగ్గుబాడు, యర్రంవారిపాలెం, ఆదిపూడి గ్రామాల్లోని డ్రాపౌట్స్‌ను మరలా పాఠశాలల్లో రీజాయినింగ్ చేయించే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల పరిధిలో ప్రతి ఇంటినీ జల్లెడ పట్టాలన్నారు. దగ్గుబాడు, ఆదిపూడి, వైవీపాలెంలో రీజాయినింగ్ ఇచ్చారు. భవనం శ్రీనివాసరరెడ్డి, సీహెచ్ మహాలక్ష్మమ్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో ఉన్నత భవిత



శిక్షణకు హాజరైన ఎన్‌సీసీ క్యాడెట్లు



ఎన్‌సీసీ క్యాడెట్లకు సూచనలందిస్తున్న గుంటూరు గ్రూపు కమాండర్ కల్నల్ చంద్రశేఖర్

చీరాల టౌన్: దేశసేవతో పాటు సమాజసేవలో ఎన్‌సీసీ క్యాడెట్ల పాత్ర అపారం. స్థానిక వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో 23 ఆంధ్రా బెటాలియన్ పరిధిలోని ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల్లోని కళాశాలలు, జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లకు కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ ఎన్‌సీసీ క్యాంపు-5 (సీఏటీసీ) బుధవారం ప్రారంభమైంది. 600 మంది జూనియర్స్, సీనియర్స్ వింగ్స్‌కు చెందిన బాలబాలికలు పాల్గొన్నారు. పది రోజుల పాటు మిలటరీ తరహాలో ప్రత్యేక శిక్షణ, డ్రిల్, ఫైరింగ్ నేర్చుకుంటున్నారు. క్యాంపు కమాండెంట్, లెఫ్టనెంట్ కల్నల్ సునీల్ గౌతమ్ స్వీయ పర్యవేక్షణ చేస్తున్నారు.

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, పచ్చదనం పరిశుభ్రత, రక్తదానం తదితర సేవాకార్యక్రమాల్లో ముందుండాలని వివరిస్తున్నారు. మంచి తర్ఫీదు సాధించిన క్యాడెట్లను ఆర్డీసీ, టీఎస్సీ క్యాంపులకు ఎంపికచేసి ఈసంవత్సరం ఢిల్లీలో జరిగే వేడుకల్లో హాజరు పరుస్తారు. గుంటూరు గ్రూపు కమాండర్ కల్నల్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ సీవో ముకుందన్, మేజర్ అంజిరెడ్డి, బాపయ్యశెట్టి, సురేష్‌కుమార్, శ్రీనివాసరావు, సురేష్ పాల్గొన్నారు.

జగనన్నతోనే జనరంజక పాలన



బల్లికురవలో బ్రోచర్ అందజేసి సమస్యలు తెలుసుకుంటున్న చైతన్య

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన రోజునుంచి జనరంజక పాలన అందిస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం రాత్రి బల్లికురవ గ్రామం, ఎస్సీ, ఎస్టీ కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన చేస్తూ అవినీతి రహితంగా పథకాలు అందిస్తున్న ఘనత సీఎంకే దక్కిందన్నారు. మండల కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, స్థానిక నేతలు పావులూరి చందు, షేక్ శ్రీనువలి, చల్లగుండ్ల కోటి స్వామి, షేక్ ఖాదర్, మల్లా మహాలక్ష్మయ్య వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయడంపై హర్షం

చీరాల అర్బన్: ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 12 వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయడంపై వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ సురేష్, దండమూడి శాంతారావు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేయడానికి ఇది ఓ ఉదాహరణ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఫుట్‌బాల్ కోసం పేర్లు నమోదు చేసుకోండి

చీరాల రూరల్: ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో లైసెన్సు కలిగిన రిఫరీలు, కోచ్‌లు, అన్ని వయస్సుల విభాగాలకు చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం బాపట్ల జిల్లా కో ఆర్డినేటర్ ఎన్. దేవదాసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లేదంటే జిల్లా సంఘం పరిగణలోనికి రారని పేర్కొన్నారు. త్వరలో అండర్-14, 17 విభాగాల్లో జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. 8309607343, 9490336238 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఓటరు సవరణకు పార్టీలు సహకరించాలి



రాజకీయపార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీఓ సరోజిని

చీరాల: ఈనెల 21 నుంచి వచ్చే నెల 21 వరకు జరగనున్న ఓటరు ఇంటింటి సర్వే, ఓటర్ల సవరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని చీరాల ఆర్డీఓ, ఎన్నికల అధికారి పి.సరోజిని కోరారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఓటరు సవరణలపై చీరాల నియోజకవర్గంలో ఉన్న అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు ఓటరు ఇంటింటి సర్వే జరుగుతుందని అందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించి నియోజకవర్గంలో విజయవంతం చేయాలన్నారు. మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంలో చీరాల నియోజకవర్గంలో బీఎల్వోలతో ఆర్డీవో సరోజిని సమావేశాన్ని నిర్వహించి ఓటరు ఇంటింటి సర్వేపై పలు సూచనలు, సలహాలు అందించి సర్వేను విజయవంతం చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ, బీజేపీ, బీఎస్పీ, టీడీపీ, సీపీఎం, సీపీఐ నాయకులున్నారు.

రైతులు మెళకువలు పాటించాలి



మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి హనుమంతరావు

చీరాల అర్బన్: పశు గ్రాసాలను సాగుచేయడంలో రైతులు మెళకువలు పాటించాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి ఎం.హనుమంతరావు అన్నారు. బుధవారం చీరాల మండలం ఈపూరుపాలెం పరిధిలోని బోయినవారిపాలెంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎం.హనుమంతరావు మాట్లాడారు. 7 నుంచి 14వ వరకు పశుగ్రాస వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. రైతులందరూ పశుగ్రాసాలను సాగు చేసి పాల ఉత్పత్తిని పెంచుకొని ఆర్థికాభివృద్ధిసాధించాలన్నారు. బోయిన కేశవులు అధ్యక్షత వహించగా.. శాఖ చీరాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.చిట్టిబాబుపై అవగాహన కల్పించారు. పశువైద్యులు డాక్టర్ శివారెడ్డి, భాగ్యరాజు, రవికుమార్, జి.పుష్పలత, వై.పావని, యస్.కృష్ణవేణి, దేవలక్ష్మి పాల్గొన్నారు.